# లీగల్ సర్వీసెస్‌పై అవగాహన

కొండాపూర్(సంగారెడ్డి): లీగల్ సర్వీసెస్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుతుందని సీనియర్ సివిల్ జడ్జి ఆశాలత అన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2,3,4, ఎన్‌సీసీ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సహకారంతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ, డీఎల్ఎస్ఏ ప్యానల్ అడ్వకేట్ గౌతమి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు జగదీశ్వర్, వెంకటేశం, పద్మజ, సిద్ధు, ఎన్‌సీసీ కన్వీనర్ విజయ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# మహిళలకు అండగా చట్టాలు




మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆశాలత

**సంగారెడ్డి మున్సిపాలిటీ:** అన్ని వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తున్నామని.. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆశాలత తెలిపారు. శనివారం తారా డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులకు న్యాయ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు చట్టాలు అండగా ఉంటాయన్నారు. భౌతికంగా, మానసికంగా వేధిస్తే.. ఫిర్యాదు చేయడానికి వెనకాడవద్దని, సహాయాన్ని పొందవచ్చని తెలిపారు. చిన్న పిల్లలపై లైంగిక, ఇతర దౌర్జన్యాలు జరిగితే పోక్సో లాంటి కఠిన చట్టాలతో న్యాయం జరుగుతుందన్నారు. ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. వివిదాలకు సంబంధించిన రెండు వర్గాల మధ్య సమన్వయం కుదిర్చి ఎటువంటి ఖర్చు లేకుండా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రదీప, డీఎల్‌ఎస్‌ఏ ప్యానెల్ న్యాయవాది గౌతమి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

W
సంగా
కంప్యూట
Word
EPF, ES
ఆసక్తి గ
నవంబర్

Date : 31/10/2021 EditionName : TELANGANA( SANGAREDDY )
PageNo : 01

ఈనాడు
epaper.eenadu.net

# 'న్యాయ సహాయ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి'



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఉమ్మడి జిల్లా కోర్టు న్యాయమూర్తి పాపిరెడ్డి

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: ప్రజలకు న్యాయ సహాయం అందించేందుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి మెదక్ జిల్లా కోర్టు న్యాయమూర్తి బి. పాపిరెడ్డి పేర్కొన్నారు. శనివారం సంగారెడ్డి పట్టణ పరిధి పోతిరెడ్డిపల్లి పురపాలక సంఘంలో, తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ సహాయ కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆయా కేంద్రాల్లో ప్రతి శనివారం న్యాయవాది, పారాలీగల్ కార్యకర్త ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని వివరించారు. రూ.3 లక్షలలోపు వార్షిక ఆదాయమున్న ఎస్సీ, ఎస్టీ, పేదలు ఉచితంగా న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎ.కర్ణకుమార్, సీహెచ్.ఆశాలత, న్యాయవాదులు సత్నాయపల్లి మల్లేశం, అనురాధరెడ్డి, తారా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ, సంగారెడ్డి గ్రామీణ సీఐ ఎస్.శివలింగం తదితరులు పాల్గొన్నారు.

Date : 21/11/2021 EditionName : TELANGANA ( SANGAREDDY ) PageNo : 02

# న్యాయ విషయాలపై అవగాహన ఉండాలి

## ఉమ్మడి జిల్లా జడ్జి పాపిరెడ్డి




**మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా జడ్జి పాపిరెడ్డి**

కొండాపూర్(సంగారెడ్డి): ప్రతి ఒక్కరికీ న్యాయ సంబంధ విషయాలపై అవగాహన ఉండాలని సీనియర్ జిల్లా జడ్జి పాపిరెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన పాపిరెడ్డి మాట్లాడుతూ మహిళలు, పిల్లలు, దివ్యాంగులకు ఉచితంగా న్యాయ సహాయాన్ని అందించేందుకు కళాశాలలో న్యాయ సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అడ్వకేట్ అనురాధ ఆధ్వర్యంలో ఈ కేంద్రం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏడవ సెషన్ కోర్టు జడ్జి కరుణకుమార్, ఐదవ అడిషనల్ సెషన్ జడ్జి ఆశాలత, కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ ఉన్నారు.

**పోతిరెడ్డి పల్లిలో..**

సంగారెడ్డి అర్బన్: పట్టణ పరిధిలోని పోతిరెడ్డిపల్లిలో న్యాయ సహాయ సలహా కేంద్రాన్ని శనివారం ఉమ్మడి జిల్లా జడ్జి పాపిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సాక్షి
SAKSHI TELUGU DAILY
Sun, 21 November 2021
https://epaper.sakshi.c